క్లుప్తంగా

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు



డిచ్‌పల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండలంలోని అమృతాపూర్ ఒడ్డెర కాలనీకి చెందిన సుమారు 50 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జగన్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తామంతా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ గెలుపునకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, దండుగుల సాయిలు, దాసరి లక్ష్మీనర్సయ్య, కృష్ణ, నయీం, అమీర్, సాయినాథ్, గిరి, రామరాజు, సురేష్, ఎల్లయ్య, రాములు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

భూపతిరెడ్డి వ్యాఖ్యలు సరికావు



జక్రాన్‌పల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సర్పంచ్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని జెడ్పీటీసీ పాట్కురి తనుజారెడ్డి, పార్టీ అధ్యక్షుడు నట్ట బోజన్న, సీనియర్ నాయకుడు రాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చింతలూర్‌లో ఈ నెల 11న భూపతిరెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా వీధి దీపాలు వెలగలేదన్నారు. అంతేగాని కావాలని చేసింది కాదన్నారు. సాంకేతికంగా జరిగిన పొరపాటుకు సర్పంచ్‌ను నిందించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కొందరు నాయకులు కాంగ్రెస్‌లో చేరినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చిన నష్టమేమి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, నాయకులు మైదం రాజన్న, పుప్పాల శ్రీనివాస్, పాట్కురి శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌కిషన్, గంగారెడ్డి, సతీష్, దీకొండ శ్రీనివాస్, దేవరాజ్, నాగుల శ్రీనివాస్,అన్వేష్‌రెడ్డి, ప్రసాద్, బాలయ్య, శివ, భూమేశ్వర్, అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటా ప్రచారం



ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలో సోమవారం బీజేపీ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ రూరల్ అభ్యర్థి కులాచారి దినేష్ తరఫున ప్రచారం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈసారి బీజేపీకి ప్రజలు అధికారం ఇవ్వాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, ఉపాధ్యక్షుడు చిన్ను, గన్నారం సర్పంచ్ మోహన్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, విష్ణు, రజనికాంత్, అశోక్, గోపి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం



సిరికొండ: మండలంలోని పాకాల, సర్పంచ్ తండాలో కాంగ్రెస్ నాయకులు సోమవారం రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్, భూపతి నాయక్, మోహన్, జయరాం, జీవన్, రాజేందర్, గణేష్, మాజీ ఎంపీటీసీ రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి



నిజామాబాద్‌నాగారం: బీసీలకు టికెట్ల విషయంలో అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీచైర్మన్ విఠల్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడిని ఖండించారు. అలాగే కాసుల బాలరాజుకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. టికెట్లు అమ్ముకున్న రేవంత్‌రెడ్డి రేటెంతరెడ్డిగా మారిపోయారన్నారు. ఏటీఎస్ శ్రీనివాస్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్వర్, డాక్టర్ తెలంగాణ శంకర్, శేఖర్‌రాజు ఉన్నారు.

దొరల పాలనకు చరమగీతం పాడాలి

- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం
- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: ప్రస్తుత ఎన్నికల్లో దొరలపాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ ఆలీ ప్రజలకు పిలుపునిచ్చారు. నాగారంలో సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలు దొరల తెలంగాణకు, ప్రజా తెలంగాణకు మధ్య జరుగుతున్నవని అన్నారు. ప్రజల సొమ్మును కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇసుక ల్యాండ్, కాంట్రాక్టర్ ఏ దందాలో చూసినా కేసీఆర్ కుటుంబం ఎమ్మెల్యేల దోపిడీ కనిపిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే విజయమని, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఒకే కుటుంబం చేతిలో బందీ అయిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారు చేసిన అవినీతి అంతా కక్కిస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్నికల్లో గెలిస్తే ఏం చేస్తామో చెప్పకుండా నీవెంత దోచుకున్నావు నువ్వు ఎంత సంపాదించుకున్నావో చెప్పు అంటూ సవాలు ప్రతి సవాలు విసురుకుంటూ కాంగ్రెస్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలని చూస్తున్నారన్నారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, నాయకులు కేశవ వేణు, రత్నాకర్, నజీబ్ అలీ, జావిద్ అక్రమ్, అబ్దుల్ ఎజాస్, షాదాబ్ హుస్సేన్, అబ్దుల్ ముఖీం, ఇర్ఫాన్‌అలీ, మోయిన్, గౌస్, అన్వర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఖలీల్‌వాడి: నగరంలోని మారుతినగర్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులు, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముదిరాజ్ సంఘం నుంచి 100మంది సభ్యులు, కంఠేశ్వర్ ఆలయ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకురాలు స్వర్ణలత, చంద్రశేఖర్ కాలనీ 41, 42 డివిజన్ నుంచి 50 మంది మహిళలు, ఎల్లమ్మగుట్ట చరణ్ ఆధ్వర్యంలో 100 మంది, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ 25 మంది, కేశవేణు ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు 15 రోజులు సైనికుల్లా పోరాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ముస్లిం మహిళలతో షబ్బీర్‌అలీ

అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేస్తాం

- రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ఇందల్వాయి: రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక, అసైన్డ్ భూములపై ఉన్న అన్నిరకాల ఆంక్షలను ఎత్తివేస్తామని రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని మల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లె, అన్సాన్‌పల్లి, జీకే తండా, గౌరారం, వెంగల్‌పాడ్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఆయన మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. పాలన పక్కన పెట్టి సీఎం కుర్చీకోసం పాకులాడుతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం లేదని ఏం చేయాలన్నా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ నేతల గడపల ముందు ఉంచుతారని విమర్శించారు. తాను గెలిచి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల వివరాలను ఆయన ప్రజలకు వివరించారు. రూరల్‌లో బీజేపీ అభ్యర్థి గెలిచే అవకాశం లేదని బీజేపీకి వేసే ఓటు వృథా కాకుండా బీఆర్ఎస్‌కి వేయాలని సూచించారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పీటీసీలు సుమనరెడ్డి, బాజిరెడ్డి జగన్, ఎంపీపీ రమేష్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అంజయ్య, పులి వసంత, పులి శ్రీనివాస్, కుమార్, రఘు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

ప్రజా ఆశీస్సులే నా బలం





ధన్‌పాల్‌కు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ.. శివాజీ విగ్రహం వద్ద ధన్‌పాల్, బీజేపీ నేతలు

- అర్బన్‌లో బీజేపీకి అవకాశం ఇవ్వండి
- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్:ప్రజా ఆశీస్సులే నా బలం, నా బలగం అని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 11వ డివిజన్ నాగారంలో సోమవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగరంలో ఎన్నో దేవాలయాలను నా ట్రస్ట్ ద్వారా అభివృద్ధి చేస్తున్నానన్నారు. విద్య, వైద్యం కోసం నా దగ్గరకి వచ్చిన వాళ్లకు ఉట్టి చేతులతో పంపలేదన్నారు. ఈ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి నాకు ఓటేయాలని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ముద్ర లోన్, ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. నాయకులు పుట్ట వీరేందర్, సురేష్, గట్ల గంగాధర్, కల్యాణ్, కిషోర్, నాగోళ్ళ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, బొట్టు వెంకటేష్, హరీష్‌రెడ్డి, బట్టికారి ఆనంద్, శివనూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడి రాజీనామా

ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌గౌడ్ అధ్యక్ష పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. గ్రామంలో బీఆర్ఎస్ నేతల ఒంటెద్దు పోకడలతో పాటు ప్రభుత్వ పథకాలు అందిన ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇవన్ని నచ్చకనే పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి జన చైతన్య యాత్ర

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగాపూర్ చక్కెర కర్మాగారం నుంచి మంగళవారం జన చైతన్యయాత్ర నిర్వహించనున్నట్లు చక్కెర కర్మాగర పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కొండెల సాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 వరకు చక్కెర కర్మాగారం పరిధిలో ఉన్న గ్రామాల్లో యాత్ర నిర్వహిస్తామన్నారు. భారత కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు, జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి యాత్రలో పాల్గొంటారని తెలిపారు.

నేడు బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రచారం

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో నిజామాబాద్ రూరల్ బీజేపీ అభ్యర్థి దినేష్ కులచారి మంగళవారం ప్రచారం నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నర్సింగ్‌పల్లి, న్యావనంది, రావట్ల, తాటిపల్లి, చిమన్‌పల్లి, పందిమడుగు, మైలారం, సిరికొండలో ఆయన ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

ఇస్కాన్ గోవర్ధన పూజ

నిజామాబాద్ సిటీ: నగరంలో నేడు ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో శ్రీ గోవర్ధన పూజ నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రభుజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గం.లకు అన్నకూట్, కీర్తనలు, గోవర్ధన కథ, గోవర్ధన హారతి, దామోదర దీప్ ధాన్, మహా ప్రసాదం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు కంటి వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ గ్లోబల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగత్‌రెడ్డి, దయాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9440354683, 9396437571 నంబర్లను సంప్రదించాలన్నారు.

జీపీల్లో రికార్డుల తనిఖీ

బాల్కొండ: మెండోరా మండలం సావెల్, వెల్కటూర్ గ్రామ పంచాయతీల రికార్డులను ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశా రు. గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులను సరిగి వినియోగించారా? లేదా? అనే అంశాలను పరిశీలించారు. పల్లెప్రగతిలో మంజూరైన నిధుల వివరాలను పరిశీలించారు. పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట సర్పంచులు నేల్ల లావణ్య, గంగారెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎల్లమ్మగుట్టలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ అర్బన్ అభ్యర్థి గణేశ్‌గుప్తా సమక్షంలో నాగారం గౌడ సంఘం అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, బీజేపీ నాయకులు కుమ్మరి బాలయ్య, పాలకొండ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రమీల, 39వ డివిజన్ మహిళ నాయకురాలు రాగల రేఖ బీఆర్ఎస్ చేరారు. నాయకులు వెల్డింగ్ నారాయణ, ధర్మపురి, మల్లేష్ యాదవ్, అక్బర్ హుస్సేన్, కృష్ణ, ఆకాష్, తుమ్మ నాగభుషణం, శ్రీనివాస్‌గౌడ్, కస్తూరి గంగరాజు, పుండ్ర నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలువురు సెల్‌ఫోన్లను పోగొట్టుకోగా, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దొరికిన 10 సెల్‌ఫోన్లను ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు సోమవారం బాధితులకు అప్పగించారు. ఇప్పటివరకు మొత్తం 180 సెల్‌ఫోన్లను గతంలో కూడా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,887		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-10.30,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)- 10.40, 4.45,7.30
	జపాన్(తెలుగు)-1.15 ది మార్వెల్స్(ఇంగ్లీష్-3)- 10.30
స్క్రీన్-3	జైపాన్(తెలుగు)-10.20,7.30 టైగర్-3(హిందీ)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ద మార్వెల్స్(తెలుగు)-10.10 ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 10.50 జపాన్(తెలుగు)-12.45 7.30 టైగర్-3(హిందీ)-4.05
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-10.00,1.25,7.25, 10.50 - ది మార్వెల్స్(ఇంగ్లీష్)-4.50
స్క్రీన్-3	టైగర్-3(తెలుగు)-10.15 జిగర్‌తండ(తెలుగు)-1.40,10.40 దీపావళి(తెలుగు)-5.15 కోడా కోలా(తెలుగు)-8.00
స్క్రీన్-4	మా ఊరి పొలిమేర(తెలుగు)-10.35, 1.25,7.40,10.30 టైగర్-3(తెలుగు)-4.15 10.30
దేవి	జపాన్(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	జిగర్ తండ(తెలుగు)

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొరట్‌పల్లి, కొరట్‌పల్లి తండా, సుద్దులం, యానంపల్లి, సాంపల్లితండా, సాంపల్లి, లింగసముద్రం, మిట్టాపల్లి, మిట్టపల్లితండాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. అమరుల త్యాగాలకు చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, అయితే పది సంవత్సరాలుగా తెలంగాణ ద్రోహుల చేతిలో రాష్ట్రం బందీగా మారిందన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బర్త్‌డే కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కిసాన్‌కేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు పాలసాని శ్రీనివాస్, శ్యాంసన్, వాసు, ధర్మాగౌడ్, సురేందర్, సాయారెడ్డి, జహుర్, లక్ష్మణ్, రాఘవ, రమేష్, అనిల్, భూపాల్, గంగారెడ్డి, నర్సయ్య, గంగాదర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

డిచ్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ షాదుల్లా సుమారు 50 మంది ముస్లిం కార్యకర్తలతో ఆదివారం భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగాపూర్, రాంనగర్ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి భుపతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భూపతిరెడ్డికి సన్మానాలు, అప్యాయ పలకరింపులతో ప్రచారన్ని హోరెత్తించారు. రాంనగర్ గ్రామంలో 30 మంది మైనార్టీ మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు రాజు, ఖలీముద్దీన్, తోఫిక్ , బాజీబాయి, సన్ని,ఉమ్మన్, హాజి, రవి, అనిల్ కుమార్, రాంసింగ్, జావేద్ ఖాన్, నజీర్, సాయి, వెంకటేశ్వర్ తదిరులు పాల్గొన్నారు.

మన్మథస్వామి దర్శనానికి పాదయాత్ర ప్రారంభం

బోధన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వీరశైవ జంగమ, లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో కొలువైన వీరశైవుల ఆరాధ్యదైవం మన్మథ స్వామి పుణ్యక్షేత్ర దర్శనానికి 14వ మహాపాదయాత్ర ప్రారంభమైంది. పట్టణంలోని జంగమగల్లీలో ఉన్న వీరశైవుల పురాణే మఠంలో శివపార్వతులు, మన్మథస్వామి చిత్రపటాలకు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోటగిరి మండలంలోని సుంకినికి చెందిన వీరశైవుల గురువు సిద్దేశ్వర స్వామి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడినుంచి ఏకచక్రేశ్వరాలయానికి చేరుకుని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. సమాజ్ ప్రతినిధులు కర్నె హన్మంత్‌రావు, నర్సింగ్ అప్ప, లక్ష్మణ్ పటేల్, సంతోష్ మహరాజ్, శంకరప్ప, రాజేందర్ కుమార్, విఠలప్ప, పురాణే అజయ్‌కుమార్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సుంకిని సిద్దేశ్వర స్వామితో వీరశైవులు

కొనసాగుతున్న దీక్షలు

బోధన్: ఎన్డీఎస్ఎల్ కార్మికుల రిలే దీక్షలు సోమవారం నాటికి 101 రోజుకు చేరాయి. దీక్షలో కార్మికులు శ్రీధర్, నాగేశ్వర్‌రావు కూ ర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అటు ఫ్యాక్టరీ ప్రైవేట్ యాజమాన్యం, ఇటు ప్రభుత్వం తమ బకాయి వేతనాలు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష నాయకులు సైతం పట్టించుకోవడం లేదన్నారు.

నృసింహునికి ప్రత్యేక పూజలు



ఎడపల్లి: మండలంలోని జానకంపేట లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తులు సోమవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టముకి కోనేరులో స్నానాలు ఆచరించారు.

మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి



మోపాల్: రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) మైనారిటీలు, శాస్త్రీ నగర్ కాలనీవాసులు, దళిత సంఘాల నాయకులు సోమవారం ఈగ సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అన్ని వర్గాల సంక్షేమానికి బాజిరెడ్డి గోవర్ధన్ కృషి చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి, బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు బాబూమియ్యా, రషీద్, శ్రీనివాస్ రెడ్డి, హన్మండ్లు, దర్శన్, కిరణ్ గౌడ్, ప్రవీణ్, వినయ్, ఈగ లింగారెడ్డి, చిట్టి పండరి, యాదయ్య, మీనయ్య, భూషణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.